క్లుప్తంగా

సీఎం సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు



ఏటూరునాగారం : మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం హనుమకొండలోని సీఎం రేవంత్‌రెడ్డి విజయోత్సవ సభకు తరలివెళ్లారు. కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రఘు, ఇర్సవడ్ల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనపై కళాజాతా



వెంకటాపురం(ఎం) : మండలంలోని నల్లగుంట, లక్ష్మీదేవిపేట, కేశవాపూర్ గ్రామాల్లో ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మంగళవారం కళాజాతా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలంగాణ సాంస్కృతిక సారధి రహీమొద్దీన్ తెలిపారు. ప్రభుత్వం అమలుచేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలపై ఆట,పాటలతో పథకాల వల్ల కలిగే లాభాలను వివరించి ప్రజలను చైతన్యపరిచినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో కళాబృందం మార్త రవి, రాగుల శంకర్, రేలా విజయ్, బోడ కిషన్, తిరుపతి, నరేష్, శ్రీలత, శోభ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

చిట్యాల : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల,కళాశాలలో ఎకనామిక్స్ సబ్జెక్ట్ గంటల ప్రాతిపదికన ఆంగ్ల మాధ్యమంలో బోధించుటకు దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీజీటీ విభాగంలో ఎకనామిక్స్ సబ్జెక్ట్ ఖాళీగా ఉందన్నారు. తొమ్మిదో తరగతి నుంచి 12వ తరగతి వరకు బోధించవలసి ఉంటుందని, దరఖాస్తుదారులు పీజీ, బీఈడీ పూర్తి చేసి అర్హత కలిగి ఉండాలన్నారు. 22వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

చిట్యాల : రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి వర్గాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు పర్లపెల్లి కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ.రాజుకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు ఐదు సమస్యలను పరిష్కరించడం ద్వారా ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుల్ల అశోక్, నేరెళ్ల రమేష్, రత్న రమేష్, మట్టివాడ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య అందించాలి

భూపాలపల్లి అర్బన్ : రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి వర్గాలకు కేజీ నుంచి పీజీ వరకు నాణ్యమైన ఉచిత విద్యను అందించాలని ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ గుండ్ల ఓంకార్ కోరారు. ఈ మేరకు మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అర్హులకు ఎకరం వ్యవసాయ భూమి, 200గజాల ఇంటి స్థలం కేటాయించాలని వినతిలో కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రత్నాకర్, రఘుపతి, రంజిత్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బొమ్మాపూర్‌లో చోరీ

కాళేశ్వరం : మహదేవపూర్ మండలం బొమ్మాపూర్ గ్రామంలోని ఓ ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడి నగదు కాజేశారు. ఎస్సై పవన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. బొమ్మాపూర్ గ్రామానికి చెందిన శంకరమ్మ మంగళవారం ఉదయం ఇంటికి తాళం వేసి వ్యవసాయ పనులకు వెళ్లింది. పనులు ముగించుకొని ఇంటికి వచ్చి చూసే వరకు గుర్తు తెలియని దుండగులు ఇంటి తాళం, ఇంట్లో ఉన్న బీరువా తాళం పగలగొట్టి అందులో ఉన్న రూ.10 వేల నగదు దొంగలించారు. శంకరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమో దు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్ల డించారు.

ఆంక్షలు ఎత్తేయాలి



భూపాలపల్లి అర్బన్ : ఆర్టీసీ కార్మిక సంఘాలపై గత ప్రభుత్వం విధించిన ఆంక్షలు ఎత్తేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆకుదారి రమేష్ కోరారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపో ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..2019 డిసెంబర్ నుంచి ఆర్టీసీ కార్మిక సంఘాలపై విధిస్తున్న ఆంక్షలు ఎత్తివేసి తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఆర్టీసీ నిర్వహణలో కార్మిక సంఘాలకు భాగస్వామ్యం కల్పించాలన్నారు. పీఎఫ్, ఎస్ఆర్‌బీ, ఎస్‌బీటీ ట్రస్టులకు కార్మిక సంఘాల ప్రతినిధుల భాగస్వామ్యంతో బోర్డ్ ఆఫ్ ట్రస్టీలను నియమించాలన్నారు. ఆర్టీసీ కార్మికులు, నాయకులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా మొరం తవ్వకాలు

● పట్టించుకోని అధికారులు



మొరం తవ్విన వెంకట్రావుపల్లి గుట్ట

టేకుమట్ల : మండలంలో మొరం తవ్వకాలు యథేచ్ఛగా కొనసాగుతుంది. యాసంగిలో చెరువుల్లో కొనసాగిన మొరం తవ్వకాలు ప్రస్తుతం గుట్టలపై చేపట్టడంతో ప్రకృతి సంపద పూర్తిగా అంతరించిపోతుంది. ప్రభుత్వ పథకాల పేరుతో నిత్యం మొరం తవ్వకాలు ఎక్కడపడితే అక్కడ నిర్వహిస్తున్నారు. అవసర నిమిత్తం పట్టా భూముల్లో మొరం తవ్వకాలు చేపట్టాలంటే తప్పనిసరిగా మైనింగ్ అధికారుల అనుమతి తీసుకోవాలి. అనుమతిలో భాగంగా ప్రభుత్వానికి పన్ను సైతం చెల్లించాలి. కానీ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమార్కులు యథేచ్ఛగా రాత్రి, పగలు లేకుండా ఎక్కడపడితే అక్కడ మొరం తవ్వకాలను చేపడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. సెప్టెంబర్‌లో అంకుషాపూర్ శివారు కొత్త చెరువు కట్టను పట్టపగలే పొక్లెయినర్ సహాయంతో ఏకంగా కట్టనే తవ్వి మొరాన్ని తరలించారు. అంతే కాకుండా బూర్నపల్లి, బోయినిపల్లి, వెంకట్రావుపల్లి గుట్టల్లో అక్రమ తవ్వకాలు నిరంతరం కొనసాగుతున్నాయి. గర్మిళ్లపల్లి శివారు జింకల బోరు నుంచి ఎలాంటి అనుమతి లేకుండా ఇష్టారీతిన మొరం తవ్వకాలను చేపడుతూ సొమ్ము చేసుకుంటున్నారు.

వెంకట్రావుపల్లి తాటి వనం గుట్ట నుంచి..

మండలంలోని వెంకట్రావుపల్లి తాటివనంలోని గుట్టనుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ మొరం తవ్వకాలు కొనసాగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. గతంలో మొరం తరలిస్తున్న టిప్పర్‌ను టాస్క్‌ఫోర్స్, మైనింగ్ అధికారులు పట్టుకుని వదిలేయడంతో మొరం అక్రమ రవాణా నిరంతరం కొనసాగుతూ అక్రమార్కులకు వరంగా మారింది.

రెవెన్యూ అధికారులు వారించినా..

వెంకట్రావుపల్లి తాటివనంలోని గుట్ట నుంచి అనుమతులు లేకుండా అక్రమంగా మొరం తరలించొద్దని పలుమార్లు హెచ్చరించినా మొరం రవాణా ఆగడం లేదు. అధికారుల హెచ్చరికలను బేఖాతరు చేస్తూ మొరం తరలించడంతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికైనా కలెక్టర్, మైనింగ్ అధికారులు ప్రత్యేక దృష్టిసారించి అక్రమ మొరం తవ్వకాలపై ఉక్కుపాదం మోపాలని మండల ప్రజలు కోరుతున్నారు.



మొరం తరలిస్తున్న టిప్పర్

అనుమతి ఇవ్వలేదు



వెంకట్రావుపల్లి గుట్టనుంచి మొరం తరలించేందుకు ఎలాంటి అనుమతి ఇవ్వలేదు. అక్కడి నుంచి మొరం తరలిస్తున్నారనే సమాచారంతో అక్కడికి పనులను నిలిపివేసాం. మళ్లీ కొనసాగితే కేసులు నమోదు చేస్తాం. నిబంధనలకు లోబడి ఉండాలి. అతిక్రమిస్తే కేసులు తప్పవు.

– విజయలక్ష్మి, తహసీల్దార్

కేసులు నమోదు చేయాలి



నిబంధనలకు విరుద్ధంగా అక్రమ మొరం తవ్వకాలను చేపట్లే వాహనాలను వెంటనే సీజ్ చేసి, తవ్వకాలకు పాల్పడున్న అక్రమార్కులపై కేసులు నమోదు చేయాలి. అధికార పార్టీ నాయకుల అండదండలతో దందా కొనసాగుతుంది. కలెక్టర్, మైనింగ్ అధికారులు దృష్టిసారించాలి.

– మారెపల్లి మల్లేశ్, టేకుమట్ల

అక్రమ అరెస్టులు సరికాదు

ములుగు రూరల్ : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు చేయడం సరికాదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి సభ సందర్భంగా సీపీఎం నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని అన్నారు. ప్రజాపాలన అని చెబుతూ ప్రశ్నించిన వారి అరెస్టులు చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు.



పోలీసుల అదుపులో నాయకులు

ఇసుక తరలిస్తే చర్యలు

వెంకటాపురం(కె): అక్రమంగా ఇసుక, గ్రావెల్ తరలిస్తే కఠినచర్యలు తప్పవని తహసీల్దార్ లక్ష్మీ రాజయ్య మంగళవారం తెలిపారు. మండల పరిధిలోని మరికాల, మంగపేట, బెస్తగూడెం, సూరవీడు, కుక్కతోగు వాగు సమీపం నుంచి ఇసుక, గ్రావెల్ అక్రమంగా తరలించకుండా రెవెన్యూ సిబ్బందికి డ్యూటీలను వేశామన్నారు. రాత్రి 6 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు మంగపేట పాయకు ఆర్ఐ మల్లయ్య, రికార్డు అసిస్టెంట్ కిషన్ ప్రసాద్, మరికాల, బెస్తగూడెం, అంకన్నగూడెం, సూరవీడుకు రాజేష్, ముసలయ్యలు విధుల్లో ఉంటారని పేర్కొన్నారు.

మహిళా రిజర్వేషన్ అమలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న సదాలక్ష్మి

వెంకటాపురం(ఎం) : చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయాలని భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షురాలు సదాలక్ష్మి అన్నారు. మంగళవారం మండలం కేంద్రంలో జనగాం రజిత అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఆమె హాజరై మాట్లాడారు. మహిళలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని పిలుపునిచ్చారు. మహిళలను చైతన్యం చేయడానికి ఈనెల 23న హైదరాబాద్‌లో రాష్ట్ర మహాసభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మహిళలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా దాసరి సరోజన, ప్రధాన కార్యదర్శిగా జనగాం రజిత, కోశాధికారిగా ఫర్వీనా, ఉపాధ్యక్షురాలుగా కొయ్యడ లక్ష్మి, సామల రమ, కార్యదర్శులుగా బందెల జ్యోతి, జనగాం కృష్ణవేణి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దేశిని విజయలు ఎన్నికయ్యారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్, మండల కార్యదర్శి బండి నర్సయ్య, నాయకులు రామస్వామి, సమ్మక్క, రమ, లక్ష్మి, తిరుమల పాల్గొన్నారు.

కరాటేతో ఆత్మరక్షణ

ఏటూరునాగారం : కరాటేతో ఆత్మరక్షణ కలుగుతుందని రాష్ట్ర కుంగ్‌ఫూ కోచ్ బ్లాక్ బెల్ట్ ఏడో డాన్ వెంకట్‌బాబు అన్నారు. రెండ్ స్టార్ కుంగ్‌ఫూ ఇండియా ఇన్‌చార్జ్ పెనక సమ్మయ్య ఆధ్వర్యంలో సోమ, మంగళవారం మండల కేంద్రంలోని కొమురం భీమ్ స్టేడియంలో రెండు రోజులపాటు జరిగిన కుంగ్‌ఫూ శిక్షణ తరగతులు మంగళవారం ముగిశాయి. ఈ మేరకు ముఖ్యఅతిథిగా వెంకట్‌బాబు హాజరై శిక్షణ పూర్తి చేసుకున్న వారికి బ్లాక్ బెల్ట్, సర్టిఫికెట్లను అందజేశారు.

జర్నలిజం విలువలు కాపాడాలి

● డీఎస్పీ రవీందర్



వెంకన్నకు శుభాకాంక్షలు తెలుపుతున్న డీఎస్పీ

ములుగు : సమాచారాన్ని ప్రజలకు తెలియజేసే క్రమంలో జర్నలిజం విలువలు కాపాడాలని డీఎస్పీ రవీందర్ అన్నారు. ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్(టీడబ్ల్యూజేఏ) అధ్యక్షుడిగా బానోత్ వెంకన్న ఇటీవల ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈ మేరకు మంగళవారం డీఎస్పీని తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వెంకన్నకు శాలువా కప్పి డీఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు. నేటి సమాజంలో ప్రజలు వార్తలను చదివి అన్ని విషయాలు తెలుసుకుంటున్నారని అన్నారు. అలాంటి సమయంలో వార్త రాసే ముందు ఒకటికి రెండు సార్లు సరిచూసుకోవడంతో పాటు అధికారుల వివరణ తీసుకోవాలని సూచించారు. ప్రజల సమస్యలను అధికారులకు, ప్రభుత్వానికి తెలిసేలా గత కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న వారిని అభినందించారు. జర్నలిజం వృత్తికి వన్నెతెచ్చేలా నడుచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు పోరిక సునీల్, గౌరవ అధ్యక్షుడు భూక్య సునీల్, ఐజేయూ కమిటీ అధ్యక్షుడు జాలిగపు శ్రీనివాస్, జిల్లా నాయకుడు బిన్కనూరి సుమన్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి



గోవిందరావుపేట : విద్య, వైద్యం, ఉపాధి, ఇల్లు, భూమి అనే ఐదు పథకాలను ప్రజలకు ఉచితంగా అందించాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ తరుణ్ తెలిపారు. మండల పరిధిలోని చల్వాయి గ్రామంలో మంగళవారం ధర్మ సమాజ్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కమిటీ కన్వీనర్ అన్వేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తరుణ్ హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో అర్హులైన ప్రజలకు విద్యా, వైద్యం, ఉపాధి, ఇల్లు, భూమిని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. మండల నాయకులు అల్వాల ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

కృత్రిమ గర్భధారణతో అధిక లాభాలు

ములుగు రూరల్ : పశువుల్లో కృత్రిమ గర్భధారణతో అధిక లాభాలు పొందవచ్చని మల్లంపల్లి పశు వైద్యాధికారి రమేశ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని మండలంలోని కొడిశల కుంట, మాన్‌సింగ్‌తండా గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు లింగ నిర్ధారిత వీర్యంతో కలుగు లాభాలను వివరించారు. నిర్ధారిత వీర్య నాలిక ధర రూ.675లో ప్రభుత్వం సబ్సిడీగా రూ.425 చెల్లిస్తుందని రైతు వాటా రూ.250 చెల్లించాలన్నారు. ఒకే పశువుకు రెండు సార్లు లింగ నిర్ధారిత కృత్రిమ వీర్యం చూలు కట్టకపోతే రైతు వాటాధనం తిరిగి తెలంగాణ పశు గణాభివృద్ధి సంస్థ రైతు ఖాతాల్లో జమ చేస్తుందని తెలిపారు. నల్లజాతి పశువులకు ముర్రా జాతి వీర్యం, తెల్లజాతి పశువులకు సాహివాల్, హెచ్ఎఫ్ జెర్సీ సంకర జాతుల వీర్యం అందుబాటులో ఉందని అన్నారు. శిబిరంలో 45 పశువులకు గర్భస్థ వ్యాధి మందులు, 55 దూడలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీవీఏహెచ్ఓ నర్సింహ, వైద్యులు రాజశేఖర్, జేవీఓ సొమ్య, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

సన్నద్ధం కావాలి

వెంకటాపురం(ఎం) : స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సన్నద్ధం కావాలని బీజేపీ మండల అధ్యక్షుడు పైడాకుల మల్లేష్ పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం మంగళవారం మండల కేంద్రంలో బూత్ కమిటీలను వేసినట్లు వెల్లడించారు. ప్రధాని నరేంద్రమోదీ అమలుచేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. గంగుల రాజ్‌కుమార్, కాసర్ల సురేష్, పెసరు గిరిబాబు, సాంబరాజు కిరణ్, రాకేష్, నాగరాజు, శ్రీధర్‌రెడ్డి, అఖిల్, రెడ్డి శ్రీను, మహేష్, వీరేందర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పలకల పంపిణీ

ఏటూరునాగారం : మండలంలోని శివాపురం యూపీఎస్‌లో చదువుతున్న విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు వీసం నర్సయ్య మంగళవా రం పలకలు అందజేశారు. విద్యార్థులు చక్కగా చదు వుకోవాలని, భవిష్యత్‌లో అధిక మార్కులు సా ధించిన విద్యార్థులకు మరింత సాయం చేస్తానన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామచంద్రయ్య, వీసం సమ్మక్క, ప్రతాప్, ప్రవీణ్, రవి, పీఏసీఎస్ డైరెక్టర్ వంగపండ్ల రవి, నర్సక్క, గద్ద రాజు,చందు, ముత్తు, భద్రు తదితరులు పాల్గొన్నారు.



పలకలు అందజేస్తున్న నర్సయ్య

మహిళలకు వైద్యపరీక్షలు



వెంకటాపురం(కె) : మండల కేంద్రంలోని ఆరోగ్య మహిళ కేంద్రంలో ఎదిర వైద్యాధికారి భవ్యశ్రీ ఆధ్వర్యంలో మంగళవారం 81 మంది మహిళలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. 21 మంది నుంచి రక్త నమూనాలను సేకరించి వైద్య పరీక్షలకు ములుగు ఏరియా వైద్యశాలకు పంపించారు. అనంతరం సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.వైద్యసిబ్బందితో యాంటీ మైక్రోబియల్‌రెసిస్టెన్స్‌లపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు జ్యోతి, పవన్, ఆశిష వినయ్, మనోహర్, సిబ్బంది యాకలక్ష్మి, రామలక్ష్మి తదితరులు ఉన్నారు.

విద్యుత్ తీగలు అమర్చితే చర్యలు



అవగాహన కల్పిస్తున్న ఎస్సై కమలాకర్

గోవిందరావుపేట : విద్యుత్ తీగలు అమర్చి మానవులకు ప్రమాదాలు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని పస్రా ఎస్సై కమలాకర్ హెచ్చరించారు. మండలంలోని ఆయా గ్రామాల పొలాల్లో, అడవిలో విద్యుత్ ఉచ్చులు అమర్చే వారితో మంగళవారం ఎస్సై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరు తమ పంట పొలాలకు రక్షణ నిమిత్తం, మరికొందరు వన్య ప్రాణులను వేటాడుట కొరకు కరెంట్ తీగలు, ఉచ్చులు అమరుస్తున్నారు. అలా అమర్చడం వల్ల మానవుల ప్రాణాలు పోయే ప్రమాదం ఉందన్నారు. ఇక నుంచి ఎవరైనా ఇటువంటి పనులకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, నిందితుల పై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా కరెంట్ వైర్లు, ఉచ్చులు అమర్చితే పస్రా పోలీస్ వారికి సమాచారం అందించాలని అన్నారు.

గంజాయి నిర్మూలనే లక్ష్యం

గోవిందరావుపేట మండలంలో గంజాయి నిర్మూలనే లక్ష్యంగా డాగ్ స్క్వాడ్ టీమ్‌తో తనిఖీలు చేపడుతున్నామని పస్రా ఎస్సై కమలాకర్ అన్నారు. పస్రా పోలీస్ స్టేషన్ పరిధిలోని కిరాణా షాపులు, పాన్ షాపుల్లో మంగళవారం పోలీస్ డాగ్‌లతో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ప్రతి కిరాణా షాపు, పాన్ షాపుల్లో తనిఖీలు చేశామని, ఎట్టి పరిస్థితిల్లో గంజాయి, ప్రభుత్వం నిషేధించిన మత్తు పదార్థాలు వినియోగించిన, విక్రయించిన చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

వస్తువులను పునర్వినియోగించుకోవాలి

● నేషనల్ గ్రీన్ కార్ప్స్ రాష్ట్ర అధికారి విద్యాసాగర్



మాట్లాడుతున్న ఎన్‌జీసీ అధికారి విద్యాసాగర్

గోవిందరావుపేట: నిరుపయోగంగా ఉన్న వస్తువులను విద్యార్థులు పునర్వినియోగించుకోవాలని నేషనల్ గ్రీన్ కార్ప్స్ రాష్ట్ర అధికారి విద్యాసాగర్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యా శాఖ సైన్స్ విభాగంలోని నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యంలో వేస్ట్ టు వెల్త్ కార్యక్రమాన్ని జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రీన్ కార్ప్స్ రాష్ట్ర ప్రాజెక్ట్ అధికారి విద్యాసాగర్ హాజరై మాట్లాడుతూ.. నిరుపయోగ వస్తువుల్ని పునర్వినియోగించడం ద్వారా ప్రకృతి పరిరక్షించబడుతుందన్నారు. అనంతరం జయదేవ్ మాట్లాడుతూ.. ప్రకృతిలో ఏదీ వృథా కాదని, నిరుపయోగ వస్తువంటూ ఏదీ ఉండదన్నారు. అనంతరం జిల్లా నుంచి వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు కార్యక్రమాన్ని ఉద్దేశించి పోటీలు నిర్వహించగా.. గెలుపొందిన విద్యార్థులను విజేతలుగా ప్రకటించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో క్వాలిటీ కో–ఆర్డినేటర్ కాటం మల్లారెడ్డి, మండల విద్యాశాఖ అధికారి గొంది దివాకర్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, నోడల్ అధికారి కుందూరు సోమారెడ్డి, జిల్లా ఫిజికల్ సైన్స్ ఫోరం అధ్యక్షుడు శిర్ప సతీశ్, డీసీఈబీ సహాయ కార్యదర్శి విక్రం రాజ్, మండల విద్యా వనరుల కేంద్రం డాటా ఆపరేటర్ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని వినతి



మంత్రికి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

ములుగు: గిరిజనశాఖలో కొన్నేళ్లుగా కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్, లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీరా ఫూల్‌సింగ్ నాయక్ కోరారు. ఈమేరకు మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి డాక్టర్ ధనసరి సీతక్కను మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. 25 ఏళ్లుగా పని చేస్తున్న వారిని గత ప్రభుత్వాలు మోసం చేస్తూ వచ్చాయన్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో 1,804 మంది, గిరిజన సంక్షేమ గురుకులాల్లో 491 మంది బోధనేతర ఉద్యోగులు, గిరిజన సహకార సంస్థలో 94 మంది కాంట్రాక్ట్ పద్ధతిన విధులు నిర్వహిస్తున్నారన్నారు. తెలంగాణ ఉద్యమంలో 10 ఏళ్లు, కేసీఆర్ ప్రభుత్వంలో మరో 10 ఏళ్లు కాలయాపన జరిగిందన్నారు. స్పందించిన మంత్రి సీతక్క నిబంధనల మేరకు తనవంతుగా కృషి చేస్తామన్నారు. తుడుందెబ్బ ముఖ్య సలహాదారు పొదుగు శ్రీనాథ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బచ్చల ఎర్రయ్య, కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు అజ్మీర మంజునాయక్, రాజునాయక్, బాలాజీదాస్, బి.రాజునాయక్ తదితరులున్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు



పట్టుబడిన గుడుంబా, చక్కెరతో పోలీస్ అధికారులు

కాటారం : మహాముత్తారం మండలం ప్రేమ్‌నగర్, పెగడపల్లి, బోర్లగూడెం, యామన్‌పల్లి గ్రామాల్లో అక్రమంగా నిర్వహిస్తున్న గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ శాఖ, ఎన్‌ఫోర్స్‌మెంట్, డీటీఎఫ్ అధికారులు మంగళవారం సంయుక్తంగా దాడులు నిర్వహించారు. భూపాలపల్లి ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ లింగాచారి, ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై దాడులు చేసినట్లు కాటారం ఎక్సైజ్ ఎస్సై కిష్టయ్య తెలిపారు. దాడుల్లో భాగంగా 1,800 లీటర్ల చక్కెర పానకం, తయారీ సామగ్రిని ధ్వంసం చేసి 25 లీటర్ల నాటు సారా, 150 కిలోల చక్కెర స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. గుడుంబా తయారీకి పాల్పడుతున్న 8 మందిపై కేసులు నమోదు చేసి ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ వరంగల్ సీఐ నాగేశ్వరరావు, భూపాలపల్లి డీటీఎఫ్ ఇన్‌స్పెక్టర్ రాజసమ్మయ్య, ఎస్సైలు రజిత, కిష్టయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరాగాంధీ జయంతి



ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

వెంకటాపురం(కె) : మండల కేంద్రంలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, యువజన నాయకుడు కిరణ్ వర్మ ఆధ్వర్యంలో మంగళవారం వేర్వేరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు చిడెం మోహనరావు, డైరెక్టర్ ప్రకాశ్, మాజీ ఎంపీటీసీలు గార్లపాటి రవి, కొండపర్తి సీతాదేవి, నాయకులు బాలసాని వేణు, పిల్లారిసెట్టి మురళి, ధనపనేని నాగరాజు, చిట్టెం సాయి, యాసం రమేష్, దేవస హాయం, తదితరులు ఉన్నారు.